## ఉత్తమ క్రీడాకారులను తీర్చిదిద్దిన ఘనత రామచంద్రయ్యదే

**• రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

బొడ్రాయిబజార్, అక్టోబర్ 12 : ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామ ఉపాధ్యాయుడిగా పని చేసి ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ఉత్తమ క్రీడాకారులుగా తీర్చిదిద్దిన ఘనత దివంగత రిటైర్డ్ పీడీ రామచంద్రయ్యదేనని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. రామచంద్రయ్య సంస్మరణ సభను గురువారం స్థానిక త్రివేణి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించగా మంత్రి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి క్షేమ సమాచారం తెలుసుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు దండ శ్యామ్ సుందర్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణ గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

### గుడిపూడి సోమక్కకు మంత్రి, ఎమ్మెల్యే నివాళి..

తుంగతుర్తి : సూర్యాపేట జిల్లా కోర్టు గవర్నమెంట్ ప్లీడర్(జీపీ) గుడిపూడి వెంకటేశ్వర్‌రావు తల్లి సోమక్క(90) దశదిన కర్మను మండల కేంద్రంలోని ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ హాజరై సోమక్క చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు తాటికొండ సీతయ్య, డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు, గ్రంథాలయ చైర్మన్ రమేశ్‌గౌడ్, గుడిపుడి సుధాకర్ పాల్గొన్నారు.

## సూర్యాపేటలో మీడియా సెంటర్ ప్రారంభం


మీడియా సెంటర్‌ను ప్రారంభించి మాట్లాడుతున్న కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

సూర్యాపేట, అక్టోబర్ 12 : సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ సీహెచ్.ప్రియాంకతో కలిసి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని ఎన్నికల సమాచారం మీడియాకు ఈ సెంటర్ ద్వారా అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కేంద్రం ద్వారా జిల్లాకు సంబంధించిన పెయిడ్ న్యూస్, ఫిర్యాదుల పరిశీలన అలాగే దిన పత్రికల్లో వచ్చే వార్తలు, ఎలక్ట్రానిక్, కేబుల్ ప్రకటనలు పరిశీలిస్తామని చెప్పారు. జిల్లాలోని నాలుగు నియోజకవర్గాల వారీగా ఎన్నికల సమాచారాన్ని అందుబాటులో ఉంచుతామని, మీడియా ప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అంతటా ఎంసీఎంసీ అమల్లో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ ఎ.రమేశ్‌కుమార్, డీఈఐ మల్లేశం, సీపీఓ వెంకటేశ్వర్లు, సంక్షేమ అధికారి జ్యోతి పద్మ, ఏఓ సుదర్శన్‌రెడ్డి, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

### సోమవారం ప్రజావాణి రద్దు..

సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లా అధికారులు వారికి కేటాయించిన విధుల్లో నిమగ్నమై ఉన్నందున 16వ తేదీ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఎస్.వెంకట్రావ్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు ఈ విషయాన్ని గమనించి సహకరించాలని కోరారు.


వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ నాగేశ్వర్‌రావు

## రూ.31 లక్షల విలువైన గంజాయి స్వాధీనం

**• కేసు వివరాలు వెల్లడించిన జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ నాగేశ్వర్‌రావు**

సూర్యాపేటసిటీ, అక్టోబర్ 12 : గంజాయి తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులను ముంబయికి చెందిన ఆసీఫ్ ఖాన్, మహ్మద్ ఇమ్రాన్‌గా గుర్తించారు. వారి వద్ద నుంచి రూ.31.25 లక్షల విలువైన 125 కిలోల గంజాయి, కారు, మూడు సెల్‌ఫోన్లను సాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను జిల్లా ఇన్‌చార్జి ఎస్పీ నాగేశ్వర్‌రావు జిల్లా పోలీస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. డ్రైవర్‌గా పనిచేసే ఆసీఫ్ ఖాన్, చేపల వ్యాపారం చేసే ఇమ్రాన్ ఇరువురు స్నేహితులు. ముంబయి నుంచి బయల్దేరి ఒడిషాలోని తప్తపనికి చేరుకుని 125.1 కిలోలు మొత్తం 61 ప్యాకెట్లుగా కొనుగోలు చేశారు. కారు డిక్కీ, సీటు కింద కనిపించకుండా వేసుకుని తిరుగు ప్రయాణమయ్యారు. సూర్యాపేట జిల్లా రామాపురం క్రాస్‌రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీల్లో భాగంగా కారును ఆపేందుకు చూడగా తప్పించుకునే ఉద్దేశ్యంతో అతివేగంగా నడిపి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టారు. దాంతో కారును సోదా చేయగా గంజాయి రవాణా వెలుగుచూడడంతో గంజాయిని స్వాధీనం చేసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నిందితులను పట్టుకోవడంలో చాకచక్యం ప్రదర్శించిన కోదాడ రూరల్ సీఐ డి.రామకృష్ణారెడ్డి, ఎస్ఐలు సాయిప్రశాంత్, ఇబ్రహీం, లింగారెడ్డి, వెంకన్న, హెచ్‌సీలు కె.వెంకటేశ్వర్లు, ఏ.వెంకయ్య, ఎస్.కె.సైదులు, ఎం.ప్రేమజ్యోతి, కె.తిరుపతిరెడ్డి, డి.మధు, ఎస్.కె.జానిపాషాను ఇన్‌చార్జి ఎస్పీ నాగేశ్వర్‌రావు అభినందించారు.


అర్వపల్లి : కేజీబీవీలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థులు


నాగారం ప్రాథమిక పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న విద్యార్థినులు

## ఘనంగా బొడ్డెమ్మ వేడుకలు

బొడ్డెమ్మ వేడుకలను గురువారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురువాలని కోరుతూ, ఉయ్యాల పాటలతో పలుచోట్ల మహిళలు ఆడి పాడారు. అలాగే తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకైన బతుకమ్మ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేసేలా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.


తుంగతుర్తి : బతుకమ్మలతో విద్యార్థినులు


సూర్యాపేటఅర్బన్ : బొడ్డెమ్మకు పూజలు చేస్తున్న బాలాజీనగర్ మహిళలు


నూతనకల్ : బొడ్డెమ్మ ఆడుతున్న మహిళలు


మోత్కూర్‌లోని ప్రభుత్వ పాఠశాలలో..


బొడ్రాయిబజార్ : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జి.ఆర్.వివేకావాణి పాఠశాలలో..


సూర్యాపేటరూరల్ : శాస్త్ర స్కూల్‌లో దసరా, బతుకమ్మ ఉత్సవాల్లో భాగంగా పూజలు చేస్తున్న పాఠశాల యాజమాన్యం


సూర్యాపేటలోని శిరీషా పాఠశాలలో..

## చిన్నవెంకులు సేవలు మరువలేనివి

**• బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు నర్సింహారెడ్డి**

పెన్‌పహాడ్, అక్టోబర్ 12 : పెన్‌పహాడ్ మండల రైతు సంఘం నాయకుడు, బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు మామిడి చిన్న వెంకులు రైతు శ్రేయస్సు కోసం చేసిన సేవలు మరువలేనివని బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. అనంతారం గ్రామంలో గురువారం చిన్న వెంకులు విగ్రహాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, జడ్పీటీసీ మామిడి అనితాఅంజయ్య, సర్పంచ్ బైరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెన్న సీతారామ్‌రెడ్డి, నాతాల జానకిరామ్‌రెడ్డి, బిట్టు నాగేశ్వర్‌రావు, పొదిల నాగార్జున, తూముల ఇంద్రసేనారావు, మామిడి వెంకన్న, మిర్యాల వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, సురేందర్‌రెడ్డి, సైదిరెడ్డి, జానారెడ్డి, మస్తాన్ పాల్గొన్నారు.

### ఉండ్రుగొండలో రుద్రాభిషేకం

చివ్వెంల, అక్టోబర్ 12 : మండలంలోని ఉండ్రుగొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో గల ఉమామహేశ్వరస్వామి ఆలయంలో గురువారం మహాన్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకం బ్రహ్మశ్రీ మనోహర శర్మ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వ్యవసాయరంగానికి స్వామినాథన్ సేవలు మరువలేనివి

**• అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు మల్లారెడ్డి**


సెమినార్‌లో మాట్లాడుతున్న సారంపల్లి మల్లారెడ్డి

బొడ్రాయిబజార్, అక్టోబర్ 12 : భారత వ్యవసాయ రంగ అభివృద్ధికి ఎం.ఎస్.స్వామినాథన్ చేసిన సేవలు మరువలేనివని అఖిల భారత కిసాన్ సభ జాతీయ ఉపాధ్యక్షుడు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. స్థానిక ఎంవీఎన్ భవన్‌లో గురువారం 'భారత వ్యవసాయ రంగం–స్వామినాథన్ సిఫార్సులు 'అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో ఆయన మాట్లాడారు. 2014–2018 ఎన్నికల సందర్భంగా బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే స్వామినాథన్ సిఫార్సులు అమలు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన బీజేపీ వాటిని అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందన్నారు. దేశంలో మహిళా రైతుల అభ్యున్నతికి కుటుంబ స్త్రీ పథకం అమలు చేయాలని స్వామినాథన్ సిఫార్సు చేశారన్నారు. విత్తన ఏర్పాటు సంస్థగా భారతదేశం అభివృద్ధి కావాలని నిరంతరం అకాంక్షించారన్నారు. అంతకు ముందు స్వామినాథన్ చిత్రపటం వద్ద నివాళులర్పించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభనాయక్, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, బుర్రి శ్రీరాములు, పల్లె వెంకటరెడ్డి పాల్గొన్నారు.